విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అర్పించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

17న పెన్షనర్స్‌డే

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 17వ తేదీన పెన్షనర్స్‌డే సందర్భంగా బుద్దవరం రోడ్డు లోని రిటర్డ్ ఉద్యోగుల భవనంలో పెన్షనర్స్‌డే నిర్వహిస్తున్నామని రిటైడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎ మోహన్‌రావు తెలిపారు. రిటైడ్ ఉద్యోగుల సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి గన్నవరం సబ్ ట్రెజరీ పరిధిలోని రిటర్డ్ ఉద్యోగులు, రిటైడ్ ఉద్యోగుల సంఘం నాయకులు హాజకావాలన్నారు. ఈ సందర్భంగా 75 ఏళ్లు నిండిన రిటైడ్ ఉద్యోగులకు సన్మానం చేస్తారని తెలిపారు.

భూ సర్వే పై జేసీ అసంతృప్తి

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ అప రాజిత సింగ్ సిన్వర్ గురువారం సాయంత్రం మొవ్వలో నీళ్లలో నానుతున్న వరి పనల పొలాలను, అయ్యంకిలో జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష ద్వారా జరుగుతున్న భూ సర్వేలను, నిడుమోలులో నాడు నేడు పథకం ద్వారా రెండో విడత ఎంపికైన పాఠశాలల్లో పనులను పరిశీలించారు. ఆవిడ అయ్యంకిలో జరుగుతున్న భూ సర్వే తీరుతెన్నులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి .ఎస్. ఎల్. ఓ. గోపాలరావు, తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, మండల సర్వేయర్ కిషోర్ బాబు, అగ్రికల్చర్ ఆఫీసర్ కంచర్ల శివప్రసాద్, వీఆర్వోలు. జి ఫణి రాజేంద్ర (మొవ్వ), జి కోటేశ్వరరావు (అయ్యంకి), ఎం నవీన్ రెడ్డి (నిడుమోలు) భూ సర్వే నిర్వహిస్తున్న సర్వేయర్లు షేక్ అబ్దుల్ అలీం(పెదపూడి), తాతా లలిత (అయ్యంకి) లతోపాటు పలువు రైతులు అధికారులు పాల్గొన్నారు.

పంట పొలాల తనిఖీ

విశాలాంధ్ర-కోడూరు : మండలంలో తూఫాన్‌తో దెబ్బతిన పంట పొలాలను జేసీ అప రాజిత సింగ్ సిన్వర్ గురువారం పరిశీలించారు. రైతులను కలుసుకుని వారి సాధకభాధలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, జడ్.పి.సి.యాదవరెడ్డి సత్యనారాయణ,పి.ఎ.సి.యస్. అధ్యక్షులు పరిశె మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ పంట నష్టంపై అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర-అవనిగడ్డ : మాండూస్ తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం ఇప్పించేలా చూడాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జేసీ అపరాజిత సింగ్ ని కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం పలు శాఖల అధికారులతో జేసీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ ఏ విపత్తు వచ్చిన దివిసీమకు నష్టం వాటిల్లు తుందని, అవసరమైతే నిబంధనలు సడలించి అయినా నష్టపోయిన రైతుకు పరిహారం అందించేలా ప్రభుత్వానికి నివేదించాలని జేసీని కోరారు. అనంతరం నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధిపై ఎమ్మెల్యేతో జేసీ చర్చించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటను జేసీ అపరాజిత సింగ్. ఎమ్మెల్యే పరిశీలించారు. తొలిసారిగా నియోజకవర్గంకు విచ్చేసిన జేసీకి ఎమ్మెల్యే సింహాద్రి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు జేసీకి బొకే ఇచ్చి, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండవీటి వెంకట నారాయణ, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావుతో పాటు పలుమండలాల తహసీల్దార్లు, వ్యవసాయశాఖాధికారులు పాల్గొన్నారు.

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడిగా డొక్కు నాగేశ్వరరావు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా మంగళాపురం గ్రామ సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల సంఘం ఎన్నికలు జరిగాయి. సంఘ నూతన అధ్యక్షులుగా డొక్కు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులుగా వక్కలగడ్డ సర్పంచ్ వల్లూరు ఉమా, ఆముదార్లంక సర్పంచ్ నడకుదుటి ఆదిలక్ష్మి, పురిటిగడ్డ సర్పంచ్ మాతంగి రమ్య, యార్లగడ్డ సర్పంచ్ యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, పాగోలు సర్పంచ్ తోట శ్రీనివాసరావు, మాజేరు సర్పంచ్ కళ్లేపల్లి లక్ష్మి, నడకుదురు సర్పంచ్ గొరిపర్తి సురేష్ బాబు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూరి గోవర్ధన్ రావు, పాగోలు ఎంపీటీసీ సభ్యులు మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారుబాబు), వైసీపీ నాయకులు దాసరి హరిబాబు అభినందించి, సత్కరించారు.

గృహనిర్మాణాల్లో లక్ష్యాలను పూర్తిచేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : గృహనిర్మాణ ప్రగతిలో గడిచిన వారంలో నిర్దేశించిన లక్ష్యానికి గాను కృష్ణాజిల్లా మంచి ప్రగతి సాధించి రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి స్పందన, గృహనిర్మాణం, జగనన్న స్వచ్ఛ సంకల్పం తదితర అంశాలపై సమీక్షించగా, సుస్థిరాభివృద్ధి లక్ష్యా సాధనపై ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమీర్ శర్మ కలెక్టర్లత సమీక్షించారు. కృష్ణాజిల్లా ప్రగతి కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో గృహనిర్మాణ ప్రగతికి సంబంధించి గడిచిన వారంలో నిర్దేశించిన లక్ష్యానికి గాను ప్రారంభించని గృహాలు పునాది స్థాయికి, పునాది స్థాయిలో ఉన్న గృహాలు రూఫ్ లెవల్కు ఈ విధంగా వివిధ నిర్మాణ దశల్లో (స్టేజ్ కన్వర్షన్) మంచి ప్రగతి సాధించినట్లు తెలిపారు. జిల్లాలో సచివాలయాల వద్ద నిర్మించుటకు 404 శానిటరీ కాంప్లెక్సులు మంజూరు కాగా 330 పూర్తి చేసినట్లు తెలిపారు. వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం క్రింద జిల్లాలో 112 గ్రామాల్లో రీ సర్వే చేపట్టగా 101 గ్రామాల్లో (13వ నోటిఫికేషం జారీ) పూర్తి అయిందని, 90 గ్రామాల్లో ఫైనల్ ఆర్వో ఆర్ పబ్లిష్ చేయడం జరిగిందని, 72 గ్రామాల్లో భూహక్కు పత్రాలు జనరేట్ చేయడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఆసరాజిత సింగ్, సిపి వై, శ్రీలత, డ్వామా పిడి, హౌసింగ్ పిడి ఇన్ చార్జీ జి.వి. సూర్యనారాయణ, జడ్ పి సీఈవో జి. శ్రీనివాసరావు, ఎడి సర్వే గోపాలరాజ్, డిఎల్డీవో సుబ్బారావు, ఎస్.ఈ పంచాయితీరాజ్ ఈరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 26కు ఓటర్ల సవరణ జాబితా సిద్ధం చేయాలి

ఈనెల 26కు ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2023ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎన్నికల నమోదు అధికారులను ఆదేశించారు. అమరావతి సచివాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనా నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ కలెక్టర్ బంగ్లా నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వీడియోకాన్ఫరెన్సో ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిపై జిల్లాల వారీగా ఆయన సమీక్షించారు. నవంబర్ 9 నుంచి డిసెంబర్ 8 వరకు జిల్లాలో సాధించిన ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిని రాష్ట్ర సీఈఓకు వివరించారు. ఏపీ సీఈఓ సూచనల మేరకు కలెక్టర్ జిల్లాలోని 7 నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు దిశానిర్దేశం చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2023వ సంవత్సరం జనవరి 5న తుది ఎన్నికల జాబితా ప్రచురణ నేపథ్యంలో ఈ నెల 25 కల్లా జిల్లా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితాను సిద్ధం చేయాలన్నారు. ట్రాన్స్ జెండర్లు, నిరాశ్రయుల జాబితాను రూపొందించడంలోను ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. జనాభా మరియు ఓటర్ల నిష్పత్తి(ఈపీ రేషియో) సవ్యంగా ఉండాలన్నారు. డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, బందరు, ఉయ్యూరు డివిజన్ల ఆర్డీఓలు ఐ.కిషోర్, విజయ్ కుమార్, ఎ ముడా వీసీ బి. శివనారాయణరెడ్డి, బీసీ వెల్ఫేర్ ఉప సంచాలకులు సిహెచ్. లక్ష్మీ దుర్గా, డిఎస్ఓ వి.పార్వతి, కలెక్టరేట్ తహసీల్దార్ హరనాద్, ఎన్నికల విభాగం అధికారి శ్యామ్నాద్ తదితరులు కలెక్టర్ తో పాటు ఉన్నారు

వాడివేడిగా నగరపాలక సాధారణ సమావేశం

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : మేయర్ మోక వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన నగర పాలక సంస్థలో గురువారం మచిలీపట్నం నగరపాలక సంస్థ సాధారణ సమావేశం నిర్వహించారు. ఏజెండాలోని రెండో అంశంపై డంపింగ్ యార్డ్‌లో నిల్వలు తొలగింపు విషయమై 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయింపు, టెండర్ దక్కించుకున్న వారు జిఎస్టి 18 శాతం ఎవరు కడతారు అనే విషయమై తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ సమత కీర్తి ప్రశ్నించగా ఈ విషయమై అధికార పార్టీ కార్పొరేటర్ అయిన డిప్యూటీ మేయర్ సూరిబాబు ఇచ్చారు. సొంత పార్టీ నాయకులకే కాంట్రాక్టులు అప్పు చెప్పడం చాలా దారుణమని ఈ విషయమై వైసీపీ, టీడిపి కార్పొరేటర్ మధ్య కాసేపు వాడిగా వేడిగా చర్చ జరిగింది. 13వ అంశమైన మచిలీపట్నం లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారు నీటి సరఫరా కొరకు అర్జీ పెట్టుకొట్టుకున్నారు. ఈ విషయమై రానున్న సమావేశంలో చర్చిస్తామని అన్నారు.22 అంశాల తోపాటు ఒక టేబుల్ ఏ జెండా కలిపి మొత్తం 23 ఏజెండాలను ఆమోదం తెలిపినట్లుగా సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కవిత, మాడపాటి విజయలక్ష్మి, కోలుసు విజయ గంగా, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

వ్యాను-ఆటో ఢీ
నలుగురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కోడూరు : మాచవరం సమీపంలో కోడూరు -అవనిగడ్డ ప్రధన రహదారిపై వ్యాను-ఆటో ఢీ కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారికి గాయాలు కాగా వారిలో నలుగురికి తీవ్రగాయాలు కాగా వీరిని స్థానిక ఆవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పరామశించారు.

జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఐదు అంశాలు

విశాలాంధ్ర-కూచిపూడి : 2023వ సంవత్సరం జనవరి 27,28 తారీకులలో నిర్వహించే జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు మొవ్వ మండలం నుంచి ఐదు అంశాలు ఎంపికైనాయి. మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ లో ఈనెల 13వ తారీఖున మొవ్వ లో నిర్వహించిన ఎగ్జిబిషన్స్ లో నాలుగు పాఠశాలల నుంచి 5 ఎగ్జిబిట్స్ ఎంపికైనాయని. ఈ మండల విద్యాశాఖ అధికారి ఎన్. శివశంకరరావు విలేకరులకు వివరించారు. ఆ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు ను, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులైన బి. రమాదేవి , కే శిరీష, కే మాధవి,ఎన్. వెంకట శ్రీధర్.లను, జై టీచర్లను, విద్యార్థులను డి వో ఈ ఓ యు.వి. సుబ్బారావు అభినందించారు.

గంజాయి స్మగ్లింగ్‌లో మహిళలు
30కేజీలు స్వాధీనం
పోలీసుల అదులవులో ముగ్గురు మహిళలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): గంజాయి స్మగ్లింగ్ రూట్ మారింది. పోలీసుల తనిఖీలు పెరిగిపోవడంతో గంజాయి స్మగ్లింగ్‌లో చేసే వ్యాపారులు కొత్త రూటు ఎంచుకున్నారు. స్మగ్లింగ్‌లో మహిళలను భాగస్వామ్యం చేస్తే పెద్దగా ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు. మహిళలకు ఎక్కువ కమిషన్‌ల ఆశ చూపి స్మగ్లింగ్‌లో దింపుతున్నారు. ఈక్రమంలోనే విజయవాడ పటమటలో వద్ద స్పెషల్ ఇన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తనిఖీలు చేయగా ముగ్గురు మహిళలు 30కేజీల గంజాయిని స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడినట్టు తెలిసింది. విశాఖజిల్లా మధురవాడ నుండి విజయవాడ వస్తున్న ఆర్టీసీ బస్సులో గంజాయి రవాణా జరుగుతోందని సమాచారం రావడంతో ఎస్ఈబీ తనఖీలు చేపట్టింది. అందులో ప్రయాణిస్తున్న ముగ్గురి మహిళల వద్ద 15 ప్యాకెట్లతో సుమారు 30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

జనవరి నుంచి పెంచిన పింఛన్లు

విశాలాంధ్ర-కూచిపూడి : 2023 సంవత్సరం జనవరి నుంచి ప్రస్తుతం పంపిణీ చేస్తున్న వైయస్సార్ ఫెంక్షన్ కానుక కుతోడు అదనంగా మొవ్వ మండలానికి 292 మందికి ఫెంక్షన్స్ మంజూరు కానున్నాయి. మండలంలోని 16 సచివాలయాల నుంచి వచ్చిన దరఖాస్తులను ఈ.ఓ.పి.ఆర్.డి. వీర్ల సీతారామరాజు, ఎండిఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ గౌతమ్ కృష్ణ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి జిల్లా అధికారులకు నివేదికను పంపించారు. కొత్త సంవత్సరంలో జనవరినెల పింఛను ఫిబ్రవరి నెల నుంచి పంపిణీలు జరపటానికి మంగళస్థాయి అధికారులు సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ల సహకారంతో పరిశీలించిన దరఖాస్తులు వివరాలు ఇవే..అవిరిపూడి సచివాలయంలో 16, అయ్యంకిలో 20, భట్ల పెనుమర్రు 12, చినముత్తేవిలో 8, కాజ-1 లో 28,కాజబి2లో16, కోసూరులో 38, కూచిపూడి లో 26, మంత్రి పాలెంలో17, మొవ్వ-1లో17, నిడుమోలులో 14, మొవ్వ-2లో13, పెదముత్తే విలో16, పెదపూడిలో26, పెడసనగల్లులో15, వేములమడ సచివాలయంలో 10 మంది లబ్ధిదారులు వచ్చే సంవత్సరం నుంచి వివిధ రకాల కొత్త పింఛన్లు తీసుకోనున్నట్లు అధికారుల సమాచారం.

ఖో-ఖో పోటీలకు ఎస్‌పిఎస్ విద్యార్థులు

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 26 నుండి 30వ తేది వరకు కోలకత్తలో జరిగే 41వ జాతీయ జూనియర్ ఖో-ఖో పోటిలకు ఎపి జట్టులో ఎస్‌పిఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ కార్యదర్శి మడకా ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక ఎస్‌పిఎస్ పాఠశాలలో జాతీయ క్రీడాలకు ఎంపికైన టి.తిమెతి, బి.నాగసుశీలను అభినందిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 9నుండి 11 వరకు కర్నూలు జిల్లా ఆత్మకూరులో జరిగిన రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటిలలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.రాణి, ఖో-ఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శులు, టిఎస్ఆర్‌కె ప్రసాద్, ఎం.సీతరామిరెడ్డి, డివైఇఓ పి.వినయకుమార్, సంఘ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, చిప్‌పాట్రన్ కె.అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీ చెస్ ఛాంపియన్‌గా కేబీఎన్

విశాలాంధ్ర-విజయవాడ (స్పోర్ట్స్): కృష్ణా విశ్వవిద్యాల యం ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల చెస్ టోర్నమెంట్‌లో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఛాంపియన్‌షిప్‌ను సాధించినట్లు కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తెలిపారు. ఈ విధంగా ఛాంపియన్‌షిప్‌ను సాధించటం మూడో సారిగా పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు పీ జ్యోతికిరణ్, బీ కేశవ, ఆర్ రఘువంశీ, ఆర్ రోహిత్‌రెడ్డి, సిహెచ్ శ్రీరామ్, జీ శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొని ఛాంపియన్‌షిప్‌ను అందుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డీ హేమచంద్రరావును కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, కమిటీ ప్రముఖులు చిట్టూరి ఆనందసుధాకర్, గోళ్ల బాబావిజయకుమార్ తదితరులు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'కమ్‌జోర్ హిందీగా' సంబోధించిన కేంద్ర మంత్రి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి
పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి షేక్ గైబువల్లి డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ : తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన పార్లమెంట్ సభ్యుడు రేవంత్ రెడ్డి రూపాయి పతనం గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను అడిగిన ప్రశ్నకు నేరుగా సమాధానం చెప్పకుండా 'ఉస్‌కీ కమ్‌జోర్ హిందీ కో కమ్‌జోర్ హిందీ మే జవాబ్ దే రహీహూం' అని పదే పదే దేశ అధికార భాష హిందీ అని వ్యాఖ్యానించటం హిందీరాని రేవంత్ రెడ్డి అవమానించటమేనని హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి షేక్ గైబువల్లి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హిందీ భాషేతర రాష్ట్రాలకు జరిగిన అవమానంగా దాన్ని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం మంత్రి చేసిన 'కమ్‌జోర్ హిందీ' అనే వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హిందీ మాట్లాడేవారికే ఎంపీ సీట్లు ఇవ్వాలని, ఎంపీ పోటీ చేయాలంటే హిందీ భాష సంపూర్ణ జ్ఞానం ఉండాలని పార్లమెంటు ఉభయసభల్లో ప్రత్యేక చట్టం చేయాలని సూచించారు.

నేటి నుంచి ధనుర్మాసం

విశాలాంధ్ర-పమిడిముక్కల : మండలం లోని వైష్ణవ ఆలయాల్లో నేటి నుంచి వచ్చె నెల 14 వ తేదీ వరకు ధన్ముర్మాసం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా మంటాట తాడంకి కపిలేశ్వరపురం అగినపర్రు మేడూరు చోరగుడి అయినంపూడి ముళ్ళపూడి దగ్గర గ్రామాలలో ధర్మాస కార్యక్రమం ఉదయం 4:00 నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు ఈ సందర్భంగా సుప్రభాత సేవ సహస్రనామార్చిన జరుగుతుందని రెండవ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ స్వామివారికి విశేష పూజా కార్యక్రమం చేసి గ్రామోత్సవం నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

గన్నవరం మండల అభివృద్ధిపై సమీక్ష

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ఇఓ ఆర్డీ సత్య బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2023,24లో మండలంలోని గ్రామ పంచాయతీ అభివృద్ధి పై సమీక్ష సమావేశం జరిగింది. సర్పంచి నిడమర్తి సౌజన్య,కేసరపల్లి సర్పంచి చేబ్రోలు లక్ష్మీమోనిక, బుద్దవరం సర్పంచి బడుగు బాలమ్మ, సర్పంచులు గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలకు ఒత్తిడే మూలం
ఎస్‌బీఐ డీజీఎం కె.రంగరాజన్

విశాలాంధ్ర-విజయవాడ : ఏ ఆరోగ్య సమస్యకైనా మూల కారణం ఒత్తిడి అని, దాన్ని అధిగమించగలిగితే ఆరోగ్యం మన సొంతం అవుతుందని ఎస్‌బీఐ డీజీఎం కె.రంగరాజన్ అన్నారు. కళ్లకు సంబంధించిన సమస్యలపై అయాన్ 'ఐ' హాస్పిటల్, ఎముకలు, కీళ్ల సమస్యలపై ఎంజే నాయుడు హాస్పిటల్స్ గురువారం సూర్యారావు పేటలోని ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఆఫీసర్ల అసోసియేషన్ ఛీఫ్ రీజినల్ సెక్రటరీ వీఆర్‌కే.మోహన్, ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి భవాని ప్రసాద్, సేవా డీజీఎస్ సతీష్, పెన్షనర్ల సంఘం కార్యదర్శి ప్రసాద్‌బాబు, తదితరులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. ఎస్‌బీఐ సిబ్బంది, పెన్షనర్ల ప్రయోజనార్థం జరిగిన ఈ రెండు శిబారాల ద్వారా వెయ్యి మంది ప్రయోజనం పొందారని నిర్వాహకులు తెలిపారు.

రేపటి నుంచి ధనుర్మాసోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ షిరిడి సాయి మందిరం ముత్యాలంపాడులో శ్రీలక్ష్మీనారాయణులకు ప్రీతికరమైన ధనుర్మాస పర్వదినాలను పురస్కరించుకొని శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి ధనుర్మాస మహోత్సవములను నిర్వహిస్తున్నట్లు మందిరం గౌరవాధ్యక్షులు డాక్టర్ పి గౌతమ్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం మందిర ప్రాంగణంలో జరిపిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధనుర్మాసంలో 30 రోజులపాటు మందిరంలో వేకువ ఝామున సిద్దార్థ సిద్ధాసంకల్ప అను విశేషమైన శ్లోకము సంపుటీకరణతో శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేయడం జరుగుతుందని తెలిపారు. శివ కేశవ స్వరూపంగా షిరిడి సాయిబాబాను ఆరాధించి పూజిస్తామని, సాయి సచ్చరిత్రలో విష్ణు సహస్రనామ పారాయణ మహిమను,శక్తిని బాబా తెలిపినట్లు కూడా ఉందని మందిరంలో ప్రతిరోజు ఉదయం హారతి ముందు పారాయణ జరుగుతుందని తెలిపారు. ఆ క్రమంలోనే మందిరంలో ధనుర్మాస మహోత్సవములను పారాయణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు భక్తులందరూ విచ్చేసి విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణలో పాల్గొని బాబా వారిని దర్శించుకుని ప్రసాదం స్వీకరించి భగవదనుగ్రహానికి పాత్రులవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మందిరం అధ్యక్షులు పొన్నలూరి లక్ష్మణరావు,ఇంచార్జి కార్యదర్శి కుంచనపల్లి రవి, కోశాధికారి,పారాయణ మండలి వ్యవస్థాపకుడు, కన్వీనర్ మందలపర్తి సత్యశ్రీహరి,సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావు,సభ్యులు మల్లయ్య,వై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ధనుర్మాసంలోని 30 రోజులు ఒక్కొక్క భాగవతోత్తముని గృహంలో విష్ణు సహస్రనామ పారాయణ చేస్తున్నట్లు మందలపర్తి సత్యశ్రీహరి తెలిపారు.

మురుగుబోదెలోకి దూసుకెళ్లిన టిప్పర్

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి.. నడకుదురు ప్రధాన రహదారిలో రాముడుపాలెం అడ్డరోడ్డు సమీపంలో ఇసుక టిప్పర్ ప్రమాదవశాత్తూ మురుగుబోదెలోకి కొంతభాగం దూసుకెళ్లి ఆగింది. టిప్పర్ ఎడమ (ముందు)టైరు మార్జిన్ దిగటంతో అదుపుతప్పగా, డ్రైవర్ చాకచక్యంగా ఆపటం..వెనుక టైర్లు రోడ్డులో కూరుకోవటంతో కొంతమేర ముందుకువెళ్లి నిలిచిపోయింది. నడకుదురు రోడ్డులో ఇసుక టిప్పర్ల రాకపోకలు ఎక్కువగా ఉండటం, సింగిల్ లైన్ రహదారి కావటంతో ఎదురుగా పెద్దవాహనాలు వస్తున్నప్పుడు మార్జిన్ దిగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పరిమితికి మించిన లోడులతో టిప్పర్లు ప్రయాణిస్తుండటం, మార్జిన్ దిగుతుండటంతో కొత్తరోడ్డులో పలుచోట్ల టిప్పర్ల కారణంగా తారురోడ్డు మార్జిన్ కుంగుతోంది. వర్షాలు కురిసి ఉండటం, అధికలోడులతో ఉన్న వాహనం కావటంతో మార్జిన్ దిగటంతో అదుపుతప్పి ఉంటుందని భావిస్తున్నారు. ఈ సంఘటనతో తారురోడ్డు, మార్జిన్ దెబ్బతింది.

తానా సాంస్కృతిక కళోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అద్భుత కళాధామం అంకిత సేవాభావం నినాదంతో తానా ఆధ్వర్యంలో సాంస్కృతిక కళోత్సవాలను నిర్వహిస్తున్నామని తానా కమ్యూనిటీ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ రాజా కసుకుర్తి తెలిపారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సాంస్కృతిక కళోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తానా అంటే తెలుగు ప్రజలకు గుండె చప్పుడు వంటిదన్నారు. దేశ విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలకు అండగా ఉంటూ అనేక సేవా కార్యాక్రమాలు చేపట్టడమే కాకుండా అపదలో ఉన్నా వారికి అవసరమైన సహాయంలో చేయటంలు ముందువరసలు ఉంటుందన్నారు. విదేశాల్లో తెలుగు సంస్కృతిని ప్రతిభించే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అటువంటి మన ప్రాచిన సంప్రదాయాలను మరిచిపోకుండా ఉండటానికి తానా సాంస్కృతికి కళోత్సవాలు డిసెంబర్ మాసం జనవరి మొదటి వారం వరకు వివిధ కార్యక్రమాలు వాటితో పాటు రైతు కోసం కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి గుంటూరు-కృష్ణ,ఎన్టీఆర్ జిల్లాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సురేష్ యార్లగడ్డ, వై.భార్గవ్, గాయిత్రి వరిగొండ, దూపాటి శ్రీదేవి, బన్సిల్ పాల్గొన్నారు.

రైల్వే పెన్షనర్స్ తమ కుటుంబ సభ్యులే....

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పదవీ విరమణ చేసిన రైల్వే ఉద్యోగులు కూడా తమ కుటుంబ సభ్యులుగానే పరిగణిస్తామని వారికి రావలసిన అన్ని సదుపాయాలను అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తారని డివిజనల్ రైల్వే మేనేజర్ శివేంద్ర మోహన్ పేర్కొన్నారు. రైల్వే డివిజనల్ ఆడిటోరియంలో గురువారం పింఛను అదాలత్ - 2019 నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఎం మాట్లాడుతూ పెన్షన్ అదాలత్ ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రధానంగా పింఛన్, కుటుంబ పింఛన్, గ్రాట్యుటీ, సెటిల్‌మెంట్ బకాయిలు తదితర సమస్యల పరిష్కారమని, పింఛనుదారులు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తమను సంప్రదించవచ్చని సూచించారు. పెన్షన్ అదాలత్ కోసం ఎదురుచూడకుండా కార్యాలయం పనిచేసే రోజుల్లో వారి ఫిర్యాదుల పరిష్కారానికి పర్సనల్-అకౌంట్స్ ఆఫీసర్లులను కలవాలన్నారు. రైల్వే పెన్షనర్‌లను డీఆర్ఎం, బ్రాంచ్ అధికారులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎంలు డి.శ్రీనివాసరావు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ఎం.శ్రీకాంత్(ఆపరేషన్స్), సీనియర్ డిఎఫ్ఎమ్ పి.చంద్ర శేఖర్ బాబు, డిపిఓ ఎస్.కె.షాహబాజ్ హనూర్,బి సాయిలా సుధాకర్, ఏపిఓ పి. మాణిక్య రావు,కె. శ్రీనివాస్, ఇతర అధికారులు, వెల్ఫేర్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సీతారావమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రైతులకు, మహిళలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన తాతినేని సీతారావమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య కొనియాడారు. ఏపీ రైతు సంఘం అధ్వర్యంలో విజయవాడ దాసరి భవన్‌లో గురువారం కిసాన్‌సభ జాతీయ సమితి సభ్యులు, మహిళా సమాఖ్య నాయకురాలు అమరజీవి తాతినేని సీతారావమ్మ ద్వితీయ వర్ధంతి సభ నిర్వహించారు.

తొలుత ఆమె చిత్ర పటానికి నేతలు పూలదండలు వేసి నివాళు లర్పించారు. పట్టు వీడకుండా మరణించే వరకు ప్రజా సమస్యలపై సీతారావమ్మ పోరాడారని వెంకయ్య తెలిపారు. రైతుల, మహిళా పోరాటాలు, సమావేశాలు దేశంలో ఎక్కడ జరిగినా ఆమె పట్టుదలతో హాజరయ్యే వారని గుర్తుచేశారు. గ్రామ స్థాయి నుంచి ఢిల్లీ స్థాయిలో బాధ్యతలు నిర్వహించిన ఘనత ఆమెకే దక్కిందని చెప్పారు. దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక వ్యవసాయ నల్ల చట్టాలు, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో మహిళా సమాఖ్య నిర్మాణం కోసం గ్రామగ్రామాన తిరిగి బలోపేతం చేసేందుకు కృషి చేశారని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారత కోసం కుట్టు శిక్షణ, డ్వాక్రా సంఘాలు, అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహణ మొదలైనవి చేపట్టారన్నారు. కుటుంబ తగాదాల పరిష్కారంలో ఆమె తోడ్పడ్డారని గుర్తు చేశారు. సీపీఐ కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి టి.తాతయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్నీడు యలమందరావు, రైతు సంఘం నాయకులు పి.జమలయ్య, ఎం.అరుణకుమార్‌తోపాటు సీతారామమ్మ కుమార్తె సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్.పిచ్చయ్య అమరులను స్మరిస్తూ విప్లవ గీతాలు ఆలపించారు.

ఘనంగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 2వ మహాసభ

నూతన కార్యవర్గం ఏకగ్రీవం

వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడలోని సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నవ్యాంధ్రలో జరిగిన 2వ మహాసభ గురువారం ఘనంగా జరిగింది. యూనియన్ గౌరవాధ్యక్షులు డి.రాముడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథి హాజరైన ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బి.బాలయ్య మాట్లాడుతూ స్థానిక సమస్యలకు సహకరిస్తామని తెలిపారు. రాష్ట్ర సంఘం కార్యక్రమాల నిర్వహణలో పాల్గొని రాష్ట్ర సంఘానికి సహకరించాలని, సంఘం నిర్మాణానికి కృషిచేయాలని కోరారు. సభాధ్యక్షులు డి.రాముడు మాట్లాడుతూ స్థానిక సమస్యలైన ప్రమోషన్లు, చనిపోయిన ఉద్యోగుల రాయితీలు, రిటైరైన ఉద్యోగులకు రావలసిన రాయితీలపై చర్చలు జరపటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనువాసు, ఫణికుమార్, మీనాక్షి, బి.అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మెడికల్ యూనియన్ నూతన కార్యవర్గం: గౌరవాధ్యక్షులు -డి.రాముడు, ప్రెసిడెంట్-జి.జగన్‌మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్- ఎ.వి.వీరాస్వామి, సెక్రటరీ- యు.వి.రామరాజు, కోశాధికారి- జి.రజామౌళి, వైస్‌ప్రెసిడెంట్స్- ఎస్.వెంకటేశ్వరరావు, సీహెచ్.భాస్కర్, పి.సౌభాగ్యం, సహాయకార్యదర్శులు-కె.లక్ష్మణ, టి.అమలకుమారి, ఎ.స్వప్నప్రియ, ఇ.సి.మెంబర్స్- ఎం.శేషయ్య, పి.లీల, ఆయేషా, బి.అన్నవరం, వి.చంద్రం ఉన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

21న విజయవాడలో

భూ సాధన రాష్ట్ర సదస్సు

జయప్రదం చేయండి: చిలుకూరు వెంకటేశ్వరరావు పిలుపు

విశాలాంధ్ర-గంపలగూడెం : ఈనెల 21వ తేదీన విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం భూ సాధన రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు తోటమాలలోని సీపీఐ కార్యాలయం కూరపాటి ఏలియ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోనేరు. రంగారావు కమిటీ సిఫార్సులు రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలలో చేర్చి పేదలకు భూ పంపిణీ వెంటనే చేపట్టాలని కోరారు. దీర్ఘకాలంగా పేదలు సాగు చేసుకుంటున్న, నివాసముంటున్న భూములకు అన్ని హక్కులతో కూడిన పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు అన్యాయం చేసే అసైన్డ్ భూముల అమ్మకాలు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన 9/7 అసైన్డ్ చట్టం సవరణలన్నీ రద్దు చేయాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 31 లక్షల ఇళ్ల స్థలాలు ఆర్భాటంగా ప్రకటన చేసి భూములు కొనుగోలు చేసి పంపిణీ చేశారుగాని కానీ ఎక్కడా కూడా జగనన్న కాలనీలు నిర్మించలేదని తెలిపారు. పట్టణ ప్రాంతంలో ఒకటిన్నర సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో రెండు సెంట్లు స్థలాన్ని ఇవ్వాలని కోరారు .గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 1,80,000 రూపాయలు ఏ మూలకు చాలవని ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని లేనిపక్షంలో ప్రభుత్వమే గృహ నిర్మాణం చేసి ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. పై డిమాండ్ల సాధనకై ఈ నెల 21న జరిగే భూ సాధన రాష్ట్ర సదస్సుకు జిల్లా నుండి వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని చిలుకూరి. వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తిరువూరు నియోజకవర్గ అధ్యక్షులు షేక్. నాగుల మీరా, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గౌరరాజు. రామకృష్ణ ,షేక్. బాబు, తరిగొప్పుల. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రి పై భవానీ దీక్షల విరమణ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రి పై అంగరంగ వైభంగా భవానీదీక్షల విరమణలు ప్రారంభమైయ్యాయి. జై దుర్గా..జై జై దుర్గా నామస్మరణలతో ఇంద్రకీలాద్రి పరిసరాలు ప్రతిధ్వనించాయి. హోమగుండాల్లో అగ్ని ప్రతిష్ఠాపన చేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి దీక్షల విరమణకు అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. ఐదు రోజుల పాటు జరిగే భవానీదీక్షల విరమణలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం ఉదయం 6 గంటల నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతించారు. అనంతరం 6.30 గంటలకు మహా మండపం సమీపంలో ఏర్పాటు చేసిన హోమగుండాల్లో ఆలయ స్థానాచార్య విష్ణుభొట్ల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు, ఈవో డి.భ్రమరాంబ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగ్ని ప్రతిష్ఠాపన చేసి హోమగుండాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో డి.భ్రమరాంబ మాట్లాడుతూ కొవిడ్ తరువాత భవానీ దీక్షల విరమణకు జరుతుండటంతో ఈ ఏడాది సుమారు 7లక్షల మంది భవానీలు తరలివచ్చే అవకాశం ఉందని అందుకనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మూడు హోమ గుండాలను ఏర్పాటు చేయడంతోపాటు భవానీ బంధాలు స్వీకరించేందుకు 50 కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పది ప్రసాదాల కౌంటర్లతోపాటు బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో కూడా రెండు ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. కెనాల్‌రోడ్డులోని వినాయకగుడి నుండి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. సీతమ్మవారి పాదాలు, భవానీఘాట్ వద్ద జల్లు స్నానాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. భవానీలకు కూర్చుని తినే విధంగానే అన్నదానం నిర్వహిస్తున్నామని ఈవో స్పష్టం చేశారు. తొలిరోజే వేలాది మంది విరమణకు తరలిరావడంతో ఇంద్రకీలాద్రి పరిసరాలు కిక్కిరిసాయి. దీక్షాపరుల గిరి ప్రదక్షిణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ తీసుకున్న ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు.

సీపీఐ సీనియర్ సభ్యుడు ఇమామ్ మృతి

షేక్ ఇమామ్

విశాలాంధ్ర-విజయవాడ : 48వ డివిజన్ సీనియర్ పార్టీ సభ్యులు షేక్ ఇమామ్ (87) గురువారం ఇద్దా మహల్‌లోని తన ఇంటి వద్ద మృతి చెందారు. ఇమామ్ మరణ వార్త తెలియగానే సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఇమామ్ నివాసానికి వెళ్లి మృతదేహం పై పార్టీ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కోటేశ్వర రావు మాట్లాడుతూ ఇమామ్ యువకుడిగా ఉన్న కాలం నుండి పార్టీ వైపు ఆకర్షితుడై ఆనాటి నాయకులు తమ్మిన పోతరాజు, ఉప్పలపాటి రామచంద్రల స్ఫూర్తితో పార్టీలో చేరి నేటి వరకు పార్టీ నిర్వహించిన అనేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవారని చెప్పారు. పాత 4, 31 డివిజన్ల కమిటీ సభ్యులుగా ఇద్దా మహల్ ప్రాంతంలో మగ్దుం మొహిద్దీన్ శాఖ ఏర్పాటులో కీలకపాత్ర వహించారని తెలిపారు. ఈ ప్రాంతంలో కార్పొరేటర్లుగా పనిచేస్తున్న తాజ్‌నోత్‌దాసు, గండు సావిత్రమ్మ, డి.వి.రమణబాబులకు చేదోడుగా ఉంటూ ఈ ప్రాంత వాసుల ఇళ్ల పట్టాల మంజూరు చేయించటం లో కీలక పాత్ర వహించారని గుర్తు చేశారు. ఈద్గా ప్రాంతంలో స్థానికులకు తలలో నాలుకగా పనిచేశారన్నారు. ఇమామ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఇమామ్‌కు నివాళులర్పించిన వారిలో డివిజన్ ఇంచార్జి డి.వి.రమణ బాబు, డివిజన్ కార్యదర్శి ఎస్.వి.రమణ, డివిజన్ మహిళా కార్యదర్శి సి.హెచ్.పార్వతి డివిజన్ సహాయ కార్యదర్శి బేవార శ్రీనివాసరావు, కమిటీ సీనియర్ నాయకులు కొరగంజి కనకారావు, చీర్ల రామస్వామి, తొత్తడి స్వామి నాయుడు, ఎస్.కె.భాష, సీనియర్ పార్టీ సభ్యులు ఎస్.కె.జానీ, నగర ప్రజానాట్య మండలి అధ్యక్షులు ఎస్.కె.నజీర్, ఎస్.కె.అల్లా బక్షు, ఎం.డి.ఇక్బాల్, షేక్ బోడే మస్తాన్ ఉన్నారు.

మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక జెడ్పీ బాలికల పాఠశాలలో గురువారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఎంఈవో సోమశేఖర్ నాయక్ ఈ ప్రదర్శన ప్రారంభించారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు తాము రూపొందించిన అంశాలను ప్రదర్శించారు. పరిసరాల పరిశుభ్రతపై మునుకుళ్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని స్వప్న ప్రథమ బహుమతి సాధించింది. తిరువూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని చరిష్మా కాలుష్యం అనే అంశంపై రూపొందించిన ప్రయోగం ద్వితీయ బహుమతి సాధించింది.

జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన

విశాలాంధ్ర-నందిగామ: నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకల్లో భాగంగా తెదేపా నేతలు, రైతులతో కలసి జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన (బండలాగుడు) పోటీలను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం ప్రారంభించారు. స్థానిక జాతీయ రహదారి చందాపురం బైపాస్ పక్కన పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు, తెదేపా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రం తరలింపుపై కొనసాగుతున్న నిరసనలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రం వీరులపాడు నుండి జుజ్జూరు కు తరలింపు వ్యవహారంలో వీరులపాడులో వరుసగా రెండో రోజు గ్రామస్తుల నిరసనలు కొనసాగుతున్నాయి. గురువారం వీరులపాడు రహదారిపై తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రం వీరులుపాడు కొనసాగాలని నినాదాలు చేశారు. మహిళలే కాకుండా యువకులు, గ్రామస్తులు పార్టీలకు అతీతంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సీపీఐ సీనియర్ నాయకుడు వట్టికొండ చంద్రమోహన్ మాట్లాడుతూ మొండితోక సోదరులు రాఘవాపురం, పల్లగిరి కొండలను దోచుకోవడం పూర్తయిందని, జుజ్జూరు, నరసింహారావు పాలెం, రంగాపురం గట్లలోని గ్రావెల్ ను దోచుకోవడానికి పథక రచన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మండల కేంద్రం తరలింపు ని అడ్డుకుంటామని, ఈ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ప్రాణత్యాగానికైనా వెనుకాడమని ఆయన హెచ్చరించారు. అనంతరం గ్రామస్తులందరూ కలిసి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వీరులపాడు గ్రామస్తులు చేస్తున్న నిరసనకు సీపీఐ నందిగామ నియోజకవర్గం ఏరియా కార్యదర్శి చుండూరు సుబ్బారావు, జయంతి గ్రామ మాజీ సర్పంచ్ గువ్వల సత్యనారాయణ లు సంఘీభావం తెలిపారు. చౌటపల్లి, వెల్లంకి, కొణతాలపల్లి, పల్లంపల్లి, వి అన్నవరం, దొడ్డదేవరపాడు, జయంతి, పెద్దాపురం గ్రామాల గ్రామస్థాయి నాయకులు సంఘీభావం తెలిపారు.

సహకార కేంద్ర బ్యాంకు సొంతభవనానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-గంపలగూడెం : రాష్ట్రంలో రైతుల కోసం మరియు పేద దుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంలో సీఎం జగన్ పని చేస్తున్నారని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. ఆయన గురువారం గంపలగూడెంలో రూ.86 లక్షల నిధులతో కొనుగోలు చేసిన 15 సెంట్లు స్థలంలో కోటి 74 లక్షల రూపాయల తో నిర్మించే కేంద్ర సహకార బ్యాంక్ భవనానికి శంకుస్థాపన గావించినా నంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి అద్దె భవనాల్లో కో నారీలుతున్న సహకార కేంద్ర బ్యాంక్ భవనానికి శంకుస్థాపన చేయటం సంతోష్దాయకమన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ తన్నీరు. నాగేశ్వరావు మాట్లాడుతూ 1979లో గంపలగూడెం లో సహకార కేంద్ర బ్యాంక్ స్థాపించడం జరిగిందని 92 కోట్ల డిపాజిట్లు తో పాటు 327 కోట్ల రూపాయల టర్నోవర్ తో రైతులకు మంచి సహకారం అందిస్తుందని సొంత భవనం లేక అద్దె భవనాల్లో అధికారులు విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని గంపలగూడెం సహకార కేంద్ర బ్యాంక్ మంచి లాభాలు అర్జిస్తుందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసీ చైర్మన్ శీలం. నాగ నర్సిరెడ్డి, తిరువూరు, విసన్నపేట, గంపలగూడెం, జడ్పీటీసి సభ్యులు రామచంద్రారెడ్డి, లోకేష్ రెడ్డి ,కోట .శ్యామ్యూల్, సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్లు రవిశంకర్ ప్రసాద్, భూక్యరాణి, తాసిల్దార్ జి. బాలకృష్ణారెడ్డి ఎంపీపీ గోగులమ్మి. శ్రీలక్ష్మి ,సర్పంచ్ కోట. పుల్లమ్మ ,వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు. నర్సారెడ్డి, గోగుల మోడి. చెన్నకేశవరెడ్డి ,చావా. వెంకటేశ్వరరావు, మండలంలోని సహకార కేంద్ర బ్యాంక్ చైర్ పర్సన్ ల, సి ఈ ఓ లు ,సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ ప్రజలు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి మనవరాలు ఈశ్వరిమాతకు అమ్మవారి పసుపు కుంకుమ చీర సారే

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం నుండి శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మనుమరాలు ఈశ్వరిమాత ఆరాధన ఉత్సవాలు కార్యక్రమానికి దేవాలయం నుండి ఆలయ మర్యాదలతో పసుపు కుంకుమచీరఆలయ అర్చకులతో ఆశీర్వదించి వేద మంత్రాలతో అమ్మవారి భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి, రాష్ట్ర బీసీ కృష్ణ బలిజ పూసల సంఘం డైరెక్టర్ చేనీ కుమారి, ఉష, పద్మావతి, భారతి అనసూర్య తదితరులు ఆలయ ఇంఛార్జి బొద్దులూరి కృష్ణ ద్వారా అందుకొన్నారు.. ఆలయ ఈవో శివకుమార్‌కి, తిరుపతమ్మ అమ్మవారి చైర్మెన్ ఇంజం చెన్నకేశవరావుకి ధన్యవాదములు తెలిపారు.

నవరత్నాలతో పేదలందరికీ మేలు : ఎమ్మెల్యే రక్షణనిధి

విశాలాంధ్ర-ఏ కొండూరు : నవరత్నాలతో పేదలందరికీ ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు ఎ కొండూరు మండలంలోని మాధవరం సచివాలయం పరిధిలోగల పాల్తి య తండా ఎల్‌బజి కాలనీలో ఎమ్మెల్యే గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది పూల జల్లులతో హారతులతో మహిళలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో ప్రజలను నేరుగా అడిగి తెలుసుకునేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల విషయంలో కుల మతాలకు పార్టీలకు అతీతంగా అందజేయడం జరుగుతుందని సంక్షేమ ఫలాల విషయంలోఎక్కడ ఏమైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే అధికారుల ద్వారా తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల వెంకట సీతమ్మ వైకుంఠరావు ఎంపీటీసీ సభ్యురాలు మారిపోగు అనూష మహేష్ ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు జడ్పిటిసి భూక్య గనియ వజ్రాల బ్రహ్మారెడ్డి కోట పుల్లారావు పిఎసిఎస్ చైర్మన్ పాలెం ఆంజనేయులు ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూడు రవికుమార్ లతోపాటు మండల తాసిల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో నాగేశ్వరరావు ఏవో టిప్పు సుల్తాన్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీ పాల్గొన్నారు.

రైతులకు వెన్నుముకగా సొసైటీలు : ఉదయభాను

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : గుమ్మడిదూరులో రూ.22 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురు వారం ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వ్యవసాయంతో పాటు అన్ని సహకార రంగాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు,రైతులకు విత్తనం మొదలు విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని రకాల సేవలను అందిస్తున్నారని అన్నారు. నేడు మన రాష్ట్రంలో గ్రామ సచివాలయులతో ప్రజలకు మరింత సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, రాష్ట్రమైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, గ్రామ సర్పంచ్ నక్క కమల, ఎంపీపీ మార్కాపుడి గాంధీ, జడ్పీటీసీ ఉట్ల నాగమణి, ఎంపీటీసీ బారు సుధారాణి, కాకాని స్రవంతి, సొసైటీ అధ్యక్షులు వేమూరు శేషగిరిరావు, పెనుగంచిప్రోలు గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి,సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ,గ్రామ నాయకులు పోపూరు రామకోటేశ్వరరావు,పొన్నం శివాజీ,పొన్నం కోటేశ్వరరావు,వేమూరి ప్రవీణ్,నక్క సుధాకర్, మధుసూదన్‌రావు, పిడికిడి. కోటేశ్వరరావు.లగడపాటి నాగేశ్వరరావు, లగడపాటి వీరయ్య,వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు నగరంలో ఐకాన్ సైన్స్ ఎక్స్‌పో

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : నరగంలోని ఐకాన్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులచే మెగా సైన్స్ ఎక్స్పో ను ఈ నెల 17 న నిర్వహించనున్నట్లు ఐకాన్ పబ్లిక్‌స్కూల్ చైర్మన్ కె.రాజేంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ సైన్స్ ఎక్స్పో 17 వ తేది శనివారం సాయంత్రం 4:30 గంటలకు ప్రారంభించబడుతుందని చెప్పారు. సైన్స్ ఎక్స్పో విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికితీయడం మరియు వారి శాస్త్రీయ స్వభావాన్ని మెరుగుపచు కోవచ్చన్నారు. సాంకేతికత, అంతరిక్షం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వైద్యం, మరియు వ్యవసాయం మరియు కాలుష్యం వంటి అనేక ప్రస్తుత సమస్యలకు సంబంధించిన సైన్స్‌ని వివిధ అంశాలు విస్తృతమైన నమూనాల సాయంతో పరిష్కరిస్తారన్నారు. అందరికీ ప్రవేశం ఉచితమని తెలిపారు. 17వ తేదీ ప్రారంభమయ్యే ఎక్స్‌పో 18వ తేది ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7. గంటల వరకు, 19వ తేది ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3. గంటల వరకు సైన్స్ ఎక్స్పోను అందరూ సందర్శించవచ్చని వివరించారు. సైన్స్ ఎక్స్పోను అందరు సైన్స్ ఔత్సాహికులు, విజయవాడ పౌరులు సందర్శించాలని కోరారు. బహుమతి ప్రధానోత్సవం 19వ తేది జరుగుతుందని పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, **FAIROZA BEGUM** (Old Name), W/o. SHAIK MAQBOOL R/o. D.No.27-12, Ganesh Street, Kabela Centre, Ramarajya Nagar, Vijayawada, Krishna District, A.P. Have changed my name to **SHAIK FAIROZA BEGUM** (New Name). Hereafter my name is known as **SHAIK FAIROZA BEGUM.**

CHANGE OF NAME

I, VAITLA DIVYA (Old Name) **W/o. Viatla Krishna Prasanna,** Resident of H.No.40-2-29, TF-3, Siddharta Apt, Raghuram Street, Labbipet, Vijayawada, NTR Dist -520010, A.P. Have Changed my name to **VIATLA DIVYA** (New Name) Henceforth, I will be Called & Know as **VIATLA DIVYA.**

IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL DISTRICT JUDGE: VIJAYAWADA

I.A. No. 290/2022 in O.S. No. 373/2018

Between:
R.P. Constructions,
a Regd.Partnership Firm,
rep. by its Mg. Partner
Nukala Vana Venkata Ramana Prasad, S/o. N.V.S.Prasad, Hindu, aged 57 years. SBI Colony, Kanuru. **- Petitioner/Plaintiff**
AND
1. Kosaraju Ramesh Babu (died)
2. Gunnam Satya Srinivasa Rao, S/o. late Surya Bhaskara Rao, Hindu, aged about 59 years, R/o. Flat No.301, 3rd floor, Dhana lakshmi Heights apartment, R.R. Gardens, Patamata, Vijayawada.
3. Kosaraju Padma, W/o. late Kosaraju Ramesh Babu, Hindu, aged about 54 years,
4. Kosaraju Malavika, D/o. Late. Kosaraju Ramesh Babu, Hindu, aged about 34 years,
5. Kosaraju Krishna Chaitanya, S/o. late Kosaraju Ramesh Babu, Hindu, aged about 32 years, (Respondents 3 to 5 are R/o. Plot No. 27- C, New P&T colony, 2nd street, Near Saibaba Temple, Vijayawada).
- Respondents/Proposed Defendants

పై నెంబర్ పిటీషనులో మీరు 3 నుండి 5 రెస్పాండెంట్స్ అయి వున్నారు. శ్రీ కోర్ట్ వారు మీకు ఎన్నిసార్లు నోటిస్‌లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారము ది. 18-01-2023. ఉ. 10:30 ని॥లకు శ్రీ కోర్ట్ వారి ఎదుట స్వయముగా గాని ప్లీడర్ గారి ద్వారా కానీ హాజరైయి అభ్యంతరములు ఉన్నచో తెలుపుకునవలేను. లేనిచో మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

:: By order ::
శ్రీ శిష్లా శ్రీనివాస్
జె.వి.ఆర్.ఎల్.నరసింహం,
విజయవాడ అడ్వకేట్స్, గవర్నర్‌పేట,
తేదీ : 12-12-2022 విజయవాడ

IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL DISTRICT JUDGE: VIJAYAWADA

I.A. No. 291/2022 in O.S. No. 373/2018

Between:
R.P. Constructions,
a Regd.Partnership Firm,
rep. by its Mg. Partner
Nukala Vana Venkata Ramana Prasad, S/o. N.V.S.Prasad, Hindu, aged 57 years. SBI Colony, Kanuru. **- Petitioner/Plaintiff**
AND
1. Kosaraju Ramesh Babu (died)
2. Gunnam Satya Srinivasa Rao, S/o. late Surya Bhaskara Rao, Hindu, aged about 59 years, R/o. Flat No.301, 3rd floor, Dhana lakshmi Heights apartment, R.R. Gardens, Patamata, Vijayawada.
3. Kosaraju Padma, W/o. late Kosaraju Ramesh Babu, Hindu, aged about 54 years,
4. Kosaraju Malavika, D/o. Late. Kosaraju Ramesh Babu, Hindu, aged about 34 years,
5. Kosaraju Krishna Chaitanya, S/o. late Kosaraju Ramesh Babu, Hindu, aged about 32 years, (Respondents 3 to 5 are R/o. Plot No. 27- C, New P&T colony, 2nd street, Near Saibaba Temple, Vijayawada).
- Respondents/Proposed Defendants

పై నెంబర్ పిటీషనులో మీరు 3 నుండి 5 రెస్పాండెంట్స్ అయి వున్నారు. శ్రీ కోర్ట్ వారు మీకు ఎన్నిసార్లు నోటిస్‌లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారము ది. 18-01-2023. ఉ. 10:30 ని॥లకు శ్రీ కోర్ట్ వారి ఎదుట స్వయముగా గాని ప్లీడర్ గారి ద్వారా కానీ హాజరైయి అభ్యంతరములు ఉన్నచో తెలుపుకునవలేను. లేనిచో మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

:: By order ::
శ్రీ శిష్లా శ్రీనివాస్
జె.వి.ఆర్.ఎల్.నరసింహం,
విజయవాడ అడ్వకేట్స్, గవర్నర్‌పేట,
తేదీ : 12-12-2022 విజయవాడ

IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL DISTRICT JUDGE: VIJAYAWADA

I.A. No. 292/2022 in O.S. No. 373/2018

Between:
R.P. Constructions,
a Regd.Partnership Firm,
rep. by its Mg. Partner
Nukala Vana Venkata Ramana Prasad, S/o. N.V.S.Prasad, Hindu, aged 57 years. SBI Colony, Kanuru. **- Petitioner/Plaintiff**
AND
1. Kosaraju Ramesh Babu (died)
2. Gunnam Satya Srinivasa Rao, S/o. late Surya Bhaskara Rao, Hindu, aged about 59 years, R/o. Flat No.301, 3rd floor, Dhana lakshmi Heights apartment, R.R. Gardens, Patamata, Vijayawada.
3. Kosaraju Padma, W/o. late Kosaraju Ramesh Babu, Hindu, aged about 54 years,
4. Kosaraju Malavika, D/o. Late. Kosaraju Ramesh Babu, Hindu, aged about 34 years,
5. Kosaraju Krishna Chaitanya, S/o. late Kosaraju Ramesh Babu, Hindu, aged about 32 years, (Respondents 3 to 5 are R/o. Plot No. 27- C, New P&T colony, 2nd street, Near Saibaba Temple, Vijayawada).
- Respondents/Proposed Defendants

పై నెంబర్ పిటీషనులో మీరు 3 నుండి 5 రెస్పాండెంట్స్ అయి వున్నారు. శ్రీ కోర్ట్ వారు మీకు ఎన్నిసార్లు నోటిస్‌లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారము ది. 18-01-2023. ఉ. 10:30 ని॥లకు శ్రీ కోర్ట్ వారి ఎదుట స్వయముగా గాని ప్లీడర్ గారి ద్వారా కానీ హాజరైయి అభ్యంతరములు ఉన్నచో తెలుపుకునవలేను. లేనిచో మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

:: By order ::
శ్రీ శిష్లా శ్రీనివాస్
జె.వి.ఆర్.ఎల్.నరసింహం,
విజయవాడ అడ్వకేట్స్, గవర్నర్‌పేట,
తేదీ : 12-12-2022 విజయవాడ

డబ్లూడబ్లూఈ సూపర్ స్టార్ డ్రూ మెక్ఇంటైర్‌తో కార్తీ జాన్ అబ్రహంల ప్రచారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : సోనీ స్పోర్ట్స్ నెట్వర్క్ , సౌత్ సూపర్ స్టార్ కార్తీ, బాలీవుడ్ సూపర్ స్టార్ జాన్ అబ్రహంతో పాటు సూపర్ స్టార్ డ్రూ మెక్‌అంటైర్ను కలిగి ఉన్న "డబ్లూడబ్లూఈ , 100 పర్సంట్ శుద్ధ స్పోర్ట్స్ ఎంటర్టైన్మెంట్ అనే దాని కొత్త బ్లాక్ బస్టర్ ప్రచారాన్ని ప్రారంభించింది . సోనీ స్పోర్ట్స్ నెట్వర్క్ వీక్షకులను ఆకర్షించడానికి, అతిపెద్ద స్పోర్ట్స్ ఎంటర్టైన్మెంట్ ప్రాపర్టీతో వారి కనెక్షన్ను బలోపేతం చేయడానికి ఒక ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించింది . కొత్త ప్రచారం 100 పర్సంట్ శుద్ధ స్పోర్ట్స్ ఎంటర్టైన్మెంట్ ను మాత్రమే కాకుండా డబ్లూడబ్లూఈ యొక్క అసాధారణ బ్లాక్బస్టర్ వినోదంతో వీక్షకులను థ్రిల్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది . సోనీ స్పోర్ట్స్ నెట్వర్క్ ఈ చిత్రం రెండు వెర్షన్లను ప్రారంభించింది. హిందీలో ప్రచార చిత్రం జాన్ అబ్రహంతో పాటు డ్రూ మెక్ఇంటైర్ ఉండగా , తమిళం మరియు తెలుగు చిత్రంలో కార్తీతో డ్రూ మెక్ఇంటైర్ నటించారు .రాజేష్ కౌల్ , చీఫ్ రెవిన్యూ ఆఫీసర్ - డిస్ట్రిబ్యూషన్ ఇంటర్నేషనల్ బిజినెస్ మరియు హెడ్ - స్పోర్ట్స్ క్లస్టర్ , సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత ఇష్టపడే స్పోర్ట్స్ ఎంటర్టైన్మెంట్ అయిన డబ్లూడబ్లూఈ మన స్పోర్ట్స్ అని పిలుచుకోవడం చాలా ఆనందాన్ని ఇస్తుంది . మేము సోనీ స్పోర్ట్స్ నెట్వర్క్ , యువతతో గొప్ప నిబద్ధతను సృష్టించడం ద్వారా భారతదేశంలో మా అభిమానులను బలోపేతం చేయడం కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఎంపవర్‌తో మెడిక్స్ భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అంతర్జాతీయ హెల్త్ మేనేజ్‌మెంట్ కంపెనీ, మెడిక్స్ ఇప్పుడు ప్రభావవంతమైన స్పందనలను ఆరోగ్య అవసరాల కోసం అందిస్తూనే లక్షలాది మంది వినియోగదారులకు 300 మందికి పైగా అంతర్గత ఫిజీషియన్లతో పాటుగా అంతర్జాతీయంగా 4500కు పైగా ప్రపంచ శ్రేణి స్పెషలిస్ట్‌లతో సేవలను అందిస్తుంది. ఈ సంస్థ ఇప్పుడు ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యక్రమం ఎంపవర్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం చేసుకుంది. ఈ సంస్థ తనతో పాటుగా 600 మందికి పైగా అనుభవజ్ఞులైన మానసిక ఆరోగ్య నిపుణును వెంట తీసుకురావడంతో పాటుగా ప్రపంచశ్రేణి, శాస్త్రీయంగా నిరూపితమైన సాంకేతికతలను సైతం అందిస్తూ ప్రపంచ వ్యాప్తంగా 121 మిలియన్‌ల మందిపై సానుకూలంగా ప్రభావం చూపుతుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఎంపవర్ మరియు మెడిక్స్ లు సమగ్రమైన, అత్యాధునిక టెక్ పరిష్కారాలను అందిస్తూ భారతదేశంలో ఆరోగ్య సేవలను మరింతగా అందుబాటులోకి తీసుకురానున్నాయి.

నేడు సెమ్మి క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 16వ తేది టిడిపి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు టిడిపి దళిత నాయకులు తెలిపారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు విలేకర్ల సమావేశంలో దళిత టిడిపి నాయకులు కంచర్ల సుధాకార్, అసిలేటి నిర్మల, దాసు శ్యామ్‌కుమార్, పులపర్తి డేవిడ్, మొండు జోజిబాబు, బాలసాని భవానీలు మాట్లాడుతూ శుక్రవారం స్థానిక రైల్వే కమ్యూనిటీ హాల్లో సాయంత్రం 6 గంటలకు టిడిపి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్యర్యలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని, టిడిపి మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖ దైవ సేవకులు పాల్గొంటారన్నారు. క్రిస్మస్ పండగ వాతావరణంలో జరిగే వేడుకల్లో క్రైస్తవ సోదరులతో పాటుగా, ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని తెలిపారు.

క్రీస్తు జననం సర్వమానవాళికి శుభదినం

విశాలాంధ్ర-తిరువూరు: లోకరక్షకుడు ఏసుక్రీస్తు జననం సర్వ మానవాళికి శుభదినమని దైవజనులు రెవ. డాక్టర్ ఫిలిప్ మాదాసు అన్నారు. తిరువూరు మధిర రోడ్డులోని తెలుగు బాప్టిస్టు చర్చిలో బుధవారం రాత్రి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులను పాపపు జీవితం నుంచి విమోచన కలిగించిన ఏసు క్రీస్తు శాంతి, ప్రేమ, దయా గుణాలను ప్రభోదించారని, క్రైస్తవ విశ్వాసులు క్రీస్తు చూపిన మార్గంలో పరస్పరం ఐక్యత కలిగి శాంతియుత సహజీవనం గడపాలని తెలిపారు. జీసస్ సర్వెంట్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాలలో దేవుని పరిచర్య చేస్తున్న 100 మంది దైవసేవకుల కుటుంబాలకు క్రిస్మస్ కానుకలు, నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ ప్రతినిధులు, యునైటెడ్ ఫెలోషిప్ ప్రతినిధులు, స్థానిక సంఘ కాపరి రెవరెండ్ ఎం షాలేరు బాబు, డేవిడ్, ప్రభుదాసు, పాల్, విజయరావు తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధమైన విద్యా ట్యాబ్‌లు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్ : ఈ విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులకు పంపిణీ చేసేందుకు విస్సన్నపేట మండలానికి ట్యాబ్‌లు సిద్ధమైనట్లు ఎమ్మీవో సీహెచ్.రామకృష్ణ తెలిపారు. మండలానికి ఈ ట్యాబ్‌లు 180 వచ్చాయన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే 8వ తరగతి విద్యార్థులకు వీటిని అందించనున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది ప్రభుత్వ విద్యాలయాల్లో 7వ తరగతి చదివి, 8వ తరగతికి చేరుకున్న విద్యార్థులు మాత్రమే వీటిని పొందేందుకు అర్హులని ఆయన వివరించారు. ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి జగన్ లాంచనంగా ట్యాబ్‌ల పంపిణీ చేపడతారని, అదేరోజు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో కూడా వీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

అధికారుల తీరుపై అన్నదాతల ఆగ్రహం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: స్వయం సహాయక రైతుసంఘాలు జరిపే సమావేశాలకు అధికారులు కనీసం హాజరు కాకపోవటంపై విస్సన్నపేట రైతు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎ.కొండూరు రోడ్డులోని కార్యాలయంలో గురువారం నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సమాచారమందించినా ఒక్క అధికారి కూడా హాజరు కాలేదు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. రైతుల ధాన్యం విక్రయాలకు అనువుగా ప్రభుత్వం సంచులను సరఫరా చేయాలని, రాయితీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను నిల్వ చేసుకునేందుకు అవసరమైన గోదాములు నిర్మించాలని ఈ సందర్భంగా సభ్యులు తీర్మానించారు. సంఘం జిల్లా ఇన్‌చార్జి, మండల సంఘం అధ్యక్షుడు దోర్నాల దామోదరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతుసంఘం సభ్యులు కాసర చెన్నారెడ్డి, కోట శ్రీనివాసరావు, గొట్టిపూళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభు సూక్తులు ఆచరణీయం: మొండితోక సోదరులు

విశాలాంధ్ర-నందిగామ: మంచి చేయడానికే రాజకీయాల్లోకి వచ్చాం, ప్రజలకు మంచి చేస్తున్నాం , మేము చేసే ప్రతి మంచి పనుల్లో ప్రభు యేసు క్రీస్తు ఆశీర్వాదం ఉందని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్రావు, శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ లు అన్నారు.కస్తాల మరియమ్మ జ్ఞాపకార్థం గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలని మొండితోక సోదరులు నందిగామలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి సోదరి వైయస్ విమలమ్మ హాజరయ్యారు. నియోజకవర్గంలోని దైవ సేవకులకు నూతన వస్త్రాలను మొండితోక సోదరులు అందజేశారు.నందిగామ పట్టణంలో మొండితోక జగన్ మోహన్ రావు సొంత నిధులతో నిర్మించనున్న క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ భవనానికి వైఎస్ విమలమ్మ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసంగికులు మొండితోక శాంత కుమారి ,సుధా , మట్టా రమేష్ ,దైవ సేవకులు జార్జి ముల్లర్ ,పాల్ శివశంకర్ రెడ్డి , హానోకు , జీ డి ఎం ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వంతో హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆంధ్రప్రదేశ్లోని ఆరోగ్య సంరక్షణ నిపుణులు క్యాన్సర్ పరీక్షలు చేయడం, చికిత్స శిబిరాలను తాలూకా హాస్పిటల్స్ సైతం చేసేలా అవసరమైన సమగ్రమైన శిక్షణను ఆంకాలజీలోఅందించేందుకు వీలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందాన్ని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి విడదల రజిని, ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ కుమార్, హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ విజయవాడ, ఒంగోలు క్లస్టర్ సీఓఓ రవికిరణ్, బెంగళూరులోని హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ హెడ్ అండ్ నెక్ సర్జికల్ ఆంకాలజీ, రోబోటిక్ సర్జరీ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ విశాల్ రావు సమక్షంలో జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో క్యాన్సర్ వైద్య సేవలను అందించే నిపుణులు, పేషంట్ రేషియో నడుమ ఉన్న అంతరాలను పూరించడంలో ఈ ఎంఓయు ఓ ప్రతిష్టాత్మక ముందడుగుగా నిలుస్తుందని హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ విజయవాడ- ఒంగోలు క్లస్టర్ సీఓఓ రవి కిరణ్ అన్నారు.

25కి ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈ నెల 25తేది నాటికి అభ్యంతరాలు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. ఓటర్ల జాబితాకు ఆధార్ అనుసంధానం, ఫారమ్-6 బి, ఓటర్ల నుంచి ఆధార్ వివరాలు సేకరణ, అప్ డేషన్, ప్రీ రివిజన్ ఆఫ్ ఎస్ఎస్ఆర్ కార్యాచరణ, పోలిగ్ కేంద్రాల హేతుబద్దీకరణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి గురువారం కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే దాదాపు ఆధార అనుసంధానం ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి స్వీకరించిన ప్రతిపాదనలను పరిగణలోకి తోసుకుని ఓటర్ల జాబితా ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తామన్నారు. ఫారమ్-6బి సేకరణ ప్రక్రియను 72 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలినవి త్వరితగతిన పూర్తి చేస్తామని, క్లైమ్స్, అభ్యంతరాల ప్రక్రియ ఈ నెల 25వ తేది నాటికి పూర్తి చేస్తామన్నారు. గృహాలు లేని షెల్టార్స్‌లో నివాసం ఉండే వారిపైన, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్ ఓటర్లపైన ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో జిల్లాతో పోలిస్తే కొంత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఓటర్ల జాబితా పూర్తి స్థాయిలో సిద్ధం చేస్తామని వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో విజయవాడ సబ్ కలెక్టర్ అదితిసింగ్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, నియోజవర్గంలో అధికారులు పాల్గొన్నారు.

భవానీ దీక్షా విరమణలో అధికారులు అప్రమత్తం

భవానీ భక్తులు దీక్షలను విరమించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి తరలివస్తారని అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. నగరంలో భవానీ దీక్షాల విరమణ ఏర్పాట్లును కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవానీ దీక్షల విరమణ మొదటి రోజున భక్తుల రద్దీ తక్కువగా ఉన్నప్పటికి రానున్న శుక్ర, శని, ఆదివారాల్లో రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని భక్తులకు అవసరమైన ఏర్పాట్లును ముందుగానే సమకూర్చాలన్నారు. భవానీ భక్తులు స్నానమాచరించేందుకు ఘాట్‌లను ఏప్పటికప్పడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. భవానీలు స్నానం అనంతరం వస్త్రాలను నదీలోకి జారవిడుస్తారని వాటిని ఎప్పటికప్పడు సేకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్నాన ఘాట్లు వద్ద నిరంతరం గజ ఈతగాళ్ళు ఉండేలా పర్యవేక్షించాలన్నారు. కేశఖండన శాలలో భక్తులు సమర్పించిన తలనీలాలను ఏప్పటికప్పుడు సేకరించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కేశఖండన శాల వద్ద క్షురకులు భక్తుల నుండి ఎటువంటి రుసుం వసులు చేయకుండా పర్యవేక్షించాలన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది భవానీలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, గిరి ప్రదిక్షణ, హోమ గుండం ఏర్పాట్లు, ఇరుముళ్ల విరమరణ, అమ్మవారి దర్శనం, ప్రసాదం సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్యూలైన్‌ల ద్వారా భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం చేసుకునేలా చూడాలని, భక్తులకు ప్రసాదాలకు లోటు లేకుండా సిద్దం చేసుకోవాలన్నారు. భవాని దీక్షల భక్తుల నుండి ఎటువంటి ఫిర్యాధులు రానీయకుండా కార్యక్రమ నిర్వహణపై అధికారులు అప్రతమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇవో దర్బముళ్ళ భ్రమరాంభ, ఇఇలు కోటేశ్వరరావు, ఎల్.రమాదేవి, ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు కులాలు వారీగా కాకుండా రాష్టాభ్భృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో రాజకీయ పార్టీలు కులాలు వారిగా విభజించి లబ్ది పొందాలని ఆ తరువాతే రాష్టాభివృద్ధి ఉండాలనే లక్ష్యంతోనే పని చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ అధ్యక్షుడు నేతి మహేశ్వరరావు అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో పొట్టి శ్రీరాములు వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాముల ప్రాణ త్యాగం ప్రజల్లో ఆంధ్ర రాష్ట్ర ఉనికిని కాపాడటం కోసం ఆంధ్ర వాదం రగిలించాలని పిలుపు నిచ్చారు. ఆయన ప్రాణత్యాగం తో వచ్చిన రాష్ట్రాన్ని కాపాడుకోవలిసిన బాధ్యత సీమాంధ్ర పౌరులుగా ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. రాష్ట్రాన్ని విడగొట్టిన ఢిల్లీ ఆంధ్రప్రదేశ్‌కి అప్పులు పంచి, ఆస్తులు పంచక పోవటం, అలాగే ఏపికి ఇచ్చిన హామీలు మర్చిపోవటం దుర్మార్గాం అన్నారు. ప్రజలు కులాలు,పార్టీల వారీగా విడిపోవటం రాష్టానికి జరిగిన నష్టాన్ని గుర్తించలేక పోతున్నారన్నారు.కేంద్రం వద్ద మన హక్కుల గురించి గట్టిగా మాట్లాడటానికి భయపడే పరిస్థితి ఉందన్నారు.ఈ పరిస్థితి నుంచి బయటం పడాలంటే మనందరం పొట్టి శ్రీరాముల స్ఫూర్తితో జై ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తి నింపుకొన్న నాడు ఢిల్లీకి మన గళం గట్టిగ విన్పించాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు కుడా చెల్లించలేని పరిస్థితి ఉందని దాంతో అర్థిక ఎమర్జెన్సీ వచ్చిందంటే మన పరువు దేశంలో ఎంతగా దిగజారిపోతుందన్నారు.విభజన ద్వారా లక్ష కోట్లకు పైగా అప్పులు పంచి మనకు రావలిసిన ఆస్తులు 1.47 లక్షల కోట్లకు పైగా పంచక పోవటం దీనిపై మన రాజకీయ వ్యవస్థ మాట్లాడలేక పోవటం చూస్తుంటే బాధేస్తుందన్నారు.ప్రభుత్వాలే ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదన్నారు.రాష్ట్రంలో ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారని ఇదిలాగే ఉంటే పరిస్థితి ఆంధ్రజాతి అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా తప్పనిసరిగా ఇవ్వాలని విభజన హామీలను అమలు చేయాలని ఆ దిశగా రాజకీయ పార్టీలు ప్రయత్నించాలన్నారు. కులం కంటే రాజకీయ పార్టీ కంటే ముందు ఆంధ్ర జాతి ముఖ్యమన్నారు.ఈ సమావేశంలో ఫోరమ్ సెక్రటరీ బొప్పన రాజశేఖర్ రావు,నవతరం జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ,ప్రత్యేక హోదా పోరాట పరిషత్తు అధ్యక్షులు చింతా రాజశేఖర్ రావు,ప్రధాన కార్యదర్శి బేతు రామ్మోహన్,సీనియర్ జర్నలిస్ట్ నగేష్ మూర్తి,జై బీమ్ భారత్ పార్టీ నాయకులు కొండలరావు,పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబాపై వివక్షత తగదు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : 90 శాతం అంగవైఖ్యలంతో తీవ్రమైన అరోగ్య సమస్యలతో బాధపడుతున్న విప్లవ రచయిత కవి ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాపై వివక్షత చూపకుండా తక్షణం విడుదల చేయాలని పలువురు విప్లవ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా వెలువరించిన "నేను చావును దిక్కరిస్తున్నాను "అనే కవిత్వ ఇంగ్లీష్ అనువాదాన్ని సాయిబాబా సహచరి ఏఎస్ వసంతకుమారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మా సాయిబాబా పదేళ్ల కాలంగా మహారాష్ట్రలోని నాగపూర్ జైల్లో ఉన్నారని, అక్రమ కుట్ర కేసును బాంబే హైకోర్టు కొట్టివేసినప్పటికి, భారత పాలకవర్గాలు సుప్రీంకోర్టుకు వెళ్లి సాయిబాబా విడుదలను నిలుపుదల చేశారన్నారు. తీవ్ర అనారోగ్యంతో నేటికి ఆయన జైలు జీవితం గడుపుతున్నారన్నారు. దేశంలో అనేక అకృత్యాలు చేసిన వారికి న్యాయస్థానాల్లో బెయిల్ లభిస్తుందన్నారు. సాయిబాబా వంటి వారిపై క్రూరమైన అరోపణలు చేసినా నిజం కాదని నాగ్‌పూర్ కోర్టు ఈ అక్టోబర్‌లో వారందరినీ నిర్దోషులుగా ప్రకటించి విడుదల చేయాలన్నారు.నిర్దోషిగా ప్రకటించిన 24 గంటల్లోనే, కేంద్రం,రాష్ట్రంలోని బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి అడ్డుకుందన్నారు.అదే సమయంలో తనలోని కవిద్వారా "నేను చావును దిక్కరిస్తున్నాను" ,కబీర్ కవిత్వ అనువాదం, ఫైజ్ అహమ్మద్ ఫైజ్ కవిత్వాన్ని తెలుగులోకి అనువాదం చేశారన్నారు. ఈ పదేళ్ళ కాలంలో సాయిబాబా విడుదల కోసం ప్రపంచ, దేశ వ్యాప్తంగా రెండు తెలుగు రాష్ట్రాలలో రచయితల నుండి, బుద్ధి జీవుల నుండి, ప్రజా సంఘాల నుండి సహకారం అందింది అన్నారు.ఈ కార్యక్రమంలో విరసం సీనియర్ నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్,రివేరా,అరసం కృష్ణ,కులనిర్మూలనా పోరాట సమితి నుంచి దుడ్డు ప్రభాకర్, ప్రగతిశీల కార్మిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి బి కొండారెడ్డి, చైతన్య మహిళా సంఘం నాయకులు రాధ, పిడిఎం నాయకులు వై.వి., ఏ రవిచంద్ర, ఓపిడిఆర్ కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

మిరపలో వచ్చే నల్లతామర పురుగుపై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (లక్ష్మీపేట) : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మిరపలో వచ్చే నల్ల తామర పురుగుపై సమగ్ర యాజమాన్య పద్ధతులను అవలంభించేందుకు ఆపరేషన్ నల్ల తామర పురుగు ప్రాజెక్ట్‌ను ప్రారంభించినట్లు సౌత్ ఏషియా బయోటెక్నాలజీ సెంటర్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డాక్టర్ భగీరథ చౌదరి అన్నారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్లోని నల్ల తామర పురుగుపై రైతులకు ఐపిఎం ఆధారిత పద్ధతులు ఎలా సహాయపడతాయో వివరించారు. రైతులను ఉద్దేశించి పిఐ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మార్కెటింగ్ మేనేజర్ టి.రవీంద్ర మాట్లాడుతూ నల్ల తామర పురుగు నివారణకు ప్రస్తుతం లభ్యమయ్యే టెక్నాలజీ, పురుగుమందులు భవిషత్తులో రాబోయో కొత్త టెక్నాలజీ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి శివరామిరెడ్డి రీజనల్ మేనేజర్, డాక్టర్ అప్పలరాజు అన్నెపు, లోకేషన్ ట్రయల్ మేనేజర్ యన్.మురళి, ఐటీసి లిమిటెడ్ కు చెందిన డాక్టర్ సునీల్, ప్రొఫెసర్ పి. బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ రమణ నరవ, డాక్టర్ శ్రావణ్ కుమార్, రీసెర్చ్ సైంటిస్ట్ మరియు భరద్వాజ్, శ్రీజయాదవ్, సౌత్ ఏషియా బయోటెక్నాలజీ సెంటర్ ఇంటర్న్లు, ఇండోఫిల్కి చెందిన మిస్టర్ కె. శరత్, క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ నుండి మిస్టర్ జి. మధుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: పట్టణంలోని 30 వ వార్డు పుట్టబజార్ నందు పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా ఏళ్లుగా ఈ ప్రాంతంలో మంచినీటి వ్యవస్థ సరిగా లేదని కౌన్సిలర్ గింజుపల్లి వెంకటరావు ద్వారా తెలియడంతో పైపుల నిర్మాణ పనులకు ఈరోజు శంకుస్థాపన చేయటం జరిగిందని తెలిపారు. వీలైనంత త్వరగా ఇక్కడ ప్రజలకు మంచినీటి సదుపాయం అందిస్తామని తెలియజేసారు. కృష్ణా జలాలు సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని, వారం రోజుల క్రితమే కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో రిజర్వాయర్ల నిర్మాణానికి కూడా గౌరవనీయులు శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగిందని త్వరలోనే టాంక్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు పూర్తి స్థాయి మంచినీటి సరఫరా అందించేలా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు గింజుపల్లి వెంకట్రావు, పట్టెం మనోహర్, పందుల రోశయ్య, పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కాలమాని ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ : 2023 నూతన సంవత్సరం వస్తున్న సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో గురువారం స్థానిక సివిల్ కోర్టుల ప్రాంగణంలో టేబుల్ క్యాలెండర్‌ను అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రతి నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతూ ఉన్నాయని అందులో భాగంగా రాబోయే నూతన సంవత్సర సందర్భంగా వివిధ అంశాలతో రూపొందించిన క్యాలెండర్‌ను తీసుకువచ్చామని వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కేవీవీ పరమేశ్వరావు, బోసు జయమ్మ, కే ఎస్ సుధాకర్ రాజు, జీ శ్రీనివాస్, అబ్దుల్ రజాక్, ఉప్పు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు స్వచ్ఛందంగా కృషి చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు: ప్రభుత్వ పథకాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని తిరువూరు నగర పంచాయతీ చైర్పర్సన్ గత్తం కస్తూరిబాయి అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లోని ఐడియాస్ సేవా సంస్థ 25వ వార్షికోత్సవం గురువారం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిరోధం, బాలల హక్కుల పరిరక్షణకు ఐడియా సేవా సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఐడియాస్ సేవా సదనంలో ఆశ్రమం పొందిన 25 మంది బాలలకు కస్తూరిబాయి ఆర్థిక సాయం అందజేశారు. ఐడియాస్ డైరెక్టర్ అవ్వాలి శౌరి, నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ వెలుగోటు విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ ఉయ్యూరు అనసూయ, జయప్రకాష్, గత్తం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-తిరువూరు: ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరుతూ తిరువూరులో ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో గురువారం రాత్రి ప్రదర్శన జరిపారు. ఎన్జీవో హోం నుంచి బోస్ సెంటర్ వరకు జరిగిన ప్రదర్శనలో ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు మాతంగి ప్రకాష్ బాబు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రసాద్, సుందర్రావు సుందరయ్య, ముత్తయ్య, మచ్చ శ్రీనివాసరావు, భరత్ కుమారి పాల్గొన్నారు.

అంబరాన్నంటిన గ్రాండ్ మెగా సెమీ క్రిస్మస్

క్రైస్తవ వ్యతిరేక శక్తులను తిప్పికొట్టాలి: ఫాదర్ మువ్వల ప్రసాద్

విశాలాంధ్ర-విజయవాడ : ది ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ చర్చెస్ అధ్యక్షులు, విజయవాడ కతోలిక పీఠం మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ ఆధ్వర్యంలో ఐక్య క్రైస్తవ మెగా సెమీ క్రిస్మస్‌వేడుకలు అంబరాన్నంటాయి. పటమటలోని నిర్మల కాన్వెంట్ ప్రక్కన ఉన్న సెయింట్ పాల్స్ కెథడ్రల్ ప్రాంగణంలో గురువారం ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కతోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు సందేశమిస్తూ సేవకుడిగా ప్రభువు బలిత్యాగం చేసి మనకు రక్షణగా నిలిచారని చెప్పారు. ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ నిర్మాణంలో క్రైస్తవ సంస్థల పాత్ర శ్లాఘనీయం అన్నారు. కొంత మంది క్రైస్తవ వ్యతిరేక శక్తులు బలవంతపు మతమార్పిడులకు క్రైస్తవ సంస్థలు పాల్పడుతున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అటువంటి ఆరోపణలు ఐక్యంగా క్రైస్తవులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇటీవల ఛత్తీస్‌ఘడ్‌లోని బిలాస్‌పూర్‌లో కొంత మంది మతోన్మాదులు అక్కడ క్రైస్తవులు చేసుకుంటున్న క్రిస్మస్ వేడుకలను అడ్డుకోవటంతో క్రైస్తవులందరూ ఒకతాటిపైకి వచ్చి రోడ్లపై ధైర్యంగా ప్రదర్శనలు

నిర్వహించారని చెప్పారు. అనంతపురం జిల్లాలో కొన్ని దుష్టశక్తులు క్రైస్తవ పవిత్ర గ్రంథమైన బైబిల్‌ను తగులబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఫాదర్ రాజారావు తుమ్మా అంతోని రచించిన 'క్రైస్తవం' బుక్‌ను రాజారావు ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

మువ్వల ప్రసాద్ ఆధ్వర్యంలో క్యాండిల్ లైట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరనాత సంస్థ కన్వీనర్ డాక్టర్ విశ్వప్రసాద్, ఏపీఎఫ్‌సీ అధ్యక్షులు పాకలపాటి ప్రభాకరరావు, పీఎస్ఐ ప్రతినిధి ఇందుపల్లి కరుణానిధి, మన్నా మినిస్ట్రీస్ బిషప్ సజ్జనరాజు, బిషప్ రక్షణానందం, ఏపీ మైనార్టీస్ కమీషన్ వైస్ చైర్మన్ డాక్టర్ జాషువా డానియేల్ తదితరులు క్రిస్మస్ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుణదల మాత పుణ్యక్షేత్రం ఫాదర్ యేలేటి విలియం జయరాజు, బిపిస్టు ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బి.ఫజలోమెన్ అప్పికట్ల జీవరత్నం, బండి బాబూరావు తదితరులు పాల్గొన్నారు. మారిస్‌స్టెల్లా, నిర్మలా హైస్కూల్ విద్యార్థుల ఆలపించిన క్రిస్మస్ గీతాలు, నృత్య రూపకాలు ఆకట్టుకున్నాయి.